# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 12 జూన్ 2025 | ■ 10 పేజీలు


06



## పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ప్రమాద బీమా ఒప్పందం

## రెడీ.. స్టడీ.. బడి..!

ఎండలకు బైబై..
ఇండోర్ గేమ్‌లకు బైబై..
తాతయ్యకు, అమ్మమ్మకు టాటా బైబై..
సినిమాలకు, ప్లే గ్రౌండ్‌లకు,
ఆటా, పాటలకు సీయూ బైబై..
సమ్మర్ హాలిడేస్ ఐస్‌క్రీమ్‌లా
కరిగిపోయాయి..
స్కూళ్లన్నీ కొత్త పుస్తకాల్లా
తెరుచుకుంటున్నాయి..
లంచ్‌బాక్సుల నిండా.. ఊరి నుంచి
తెచ్చుకున్న తియ్యతియ్యని కబుర్లు..!
స్కూల్ బ్యాగ్ నిండా... ఫ్రెండ్స్ కోసం
దాచి ఉంచిన నవ్వుల పువ్వులు..
పంచుకుందాం, పాఠాలు విందాం..
పదండి పదండి వెళదాం..
రెడీ.. స్టడీ.. బడి..!

- వివరాలు మధ్య పేజీలో



వివరాలు 8వ పేజీల్లో

## బడి గంట మోగింది..

### నేడు పాఠశాలల పునఃప్రారంభం

# బడి బతుకులు మారేనా..?



■ సర్కారు పాఠశాలల్లో సమస్యల స్వాగతం
■ మేజర్ పాఠశాలల్లో తాగునీటి సమస్య
■ అమలుకాని విద్యాహక్కు చట్టం..
■ శిథిల భవనాల్లో బడులు ■ ఇన్‌చార్జీలే దిక్కు

■ స్కూలుకు వేళాయె ■ నేటి నుంచి పాఠశాలల పున ప్రారంభం ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తగా 4021 సర్కారు పాఠశాలలు
■ మొదటి రోజే పుస్తకాల పంపిణీ ■ సర్కారు స్కూళ్లు.. సమస్యల గూళ్లు ■ ఉపాధ్యాయుల కొరత యధాతథం ■ మౌలిక సదుపాయాలు కరువు

వేసవి కాలమంతా ఆటా పాటలతో గడిపిన పిల్లలు సెలవులకు టాటా చెప్పి బడిబాట పట్టనున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన మొదలవుతుంది. రోజుకో రకమైన యూనిఫాంలు కొనాలంటే పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే విద్యాశాఖ రూ.కోట్లు ఖర్చుపెడుతున్నా సర్కారీ బడుల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వ విఫలమవుతోంది. శిథిల భవనాలు, నిర్మాణం పూర్తికాని అదనపు గదులు, ప్రహరీ గోడలు లేకపోవడం. ఇలాంటి మరెన్నో సమస్యలతో ప్రభుత్వ పాఠశాలలు స్వాగతం పలుకుతున్నాయి. ఇదిలా ఉంటే...విద్యా సంవత్సరం మొదలవుతుందంటే తల్లిదండ్రుల్లో, ఉపాధ్యాయుల్లో ఒకింత గుబులు మొదలవుతుంది. పిల్లలకు పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, ఫీజులు కట్టాలనే భయం తల్లిదండ్రులకు ఉంటే, ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం అమలుకోసం జారీ చేసిన మెమోను నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తామని అండర్ టేకింగ్ కోరింది. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడం లేదంటూ 2020లో హైకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఇదే విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు కూడా రెండుసార్లు విచారణ చేపట్టింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబరు 19న మెమో జారీ చేసినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. హైకోర్టు ఆదేశాలతో ఈ విద్యా సంవత్సరం నుంచైనా రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకుంటుందా? లేదా అనే సందేహాలు వ్యక్తమమతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు ఇప్పటికే టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫాంలు బడులకు చేరుకున్నాయి.



10

### మంచిర్యాల అభివృద్ధిలో

## ఎవరి జోక్యం అవసరం లేదు

■ మంచిర్యాల నియోజకవర్గానికి మంత్రి నేనే రాజు నేనే ■ కార్యకర్తలే నా బలం.బలగం
■ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే ఆ పార్టీల్లో సంబురాలెందుకు
■ ఇక్కడ తట్ట ముట్టి తీయాలన్నా,, పోయాలన్న నేనే ■ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు

మంచిర్యాల నియోజకవర్గంలో ఎవరి జోక్యం అవసరం లేదని.. నియోజకవర్గానికి నేనే రాజును నేనే మంత్రిని అని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రం లోని ఆయన నివాసంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సంబురాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉంద న్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి అయితే రెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌పై అపోహలు వద్దు

■ ఏకో టూరిజంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
■ ప్రజలకు ఇబ్బంది ఉండదు..
■ కొంత మంది టైగర్ జోన్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయాందో ళనకు గురి చేస్తున్నారు.
■ డీఎఫ్‌వో నీరజ్ కుమార్



వివరాలు 10 లో




### నూతన విత్తన చట్టం

## రూపకల్పనకు కృషి

### ఆదిలాబాద్ పర్యటనలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి

నూతన విత్తన చట్టం-2025 రూపకల్పనలో రైతుల సూ చనలు తీసుకొని త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామాలదేవితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విత్తన చట్టం-2025 ముసాయిదా తయారి కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, విత్తన కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభం

**భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మంచిర్యాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 12వ తేదీన జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్రావు, ఆదిలాబాద్ టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. కార్యనిర్వాహక అభియంత ఎ.అశోక్ కుమార్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., ఎస్.డి.ఎఫ్. నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాల నడుమ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,అధ్యాపకులచే గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాధికారి యాదయ్య, గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు దిలీప్కుమార్, శ్రీనివాస్ దేశ్పాండే, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.




# కొనసాగుతన్న బడి బాట

**దండేపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని దండేపల్లి మండలంలో ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లితండ్రులను కోరారు ప్రభుత్వం కల్పించిన వసతులను వివరించారు విద్యార్థులకు దుస్తులు పాఠ్య పుస్తకాలు తోపాటు మరెన్నో వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. బుధవారం మామిడిపల్లి, కొత్తమామిడిపల్లిలో గ్రామాలలో ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్. స్వప్న, సరిత, కిషన్, రమేష్, నాగరాణి, దొరగారిపల్లె ఉపాధ్యాయులు మంజుల. ఆదేశ్వరి. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్. కారోబార్ రాజన్న అంగన్వాడీ కార్యకర్త, గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హైదరాబాద్కు తరలిన బిఆర్ఎస్ నేతలు

**చెన్నూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
కాళేశ్వరం కమిషన్ విచారణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా మద్దతుగా చెన్నూరు నుంచి బీఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ను ఎన్ని ఇబ్బం దులు పెట్టిన తెలంగాణ ప్రజల బాగు కోసమే తపిస్తారని పేర్కొన్నారు. తెలం గాణ ప్రజలు కేసీఆర్కు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. హైదరాబాద్కు తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి, మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేష్ ఇతర నాయకులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ**

**జైనూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జైనూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక అన్నారు. జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యా యులతో కలిసి పాల్గొన్న సుగుణక్క విద్యార్థులకు పలకలు, చాక్లెట్లు, అరటి పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ కామన్ డైట్ మెనూను అమలు చేస్తుందని,గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలకు వసతి సౌకర్యం, భవన నిర్మాణాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు షేక్ ముఖీద్,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ,మండలం నాయ కులు.. మండడి లింగు, గంగారాం, ప్రకాష్ పాల్గొన్నారు.





పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను

# అప్పగించిన పోలీసులు

**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని వన్ టౌన్ పోలీస్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు పోలీసులు అప్పగించారు. బుధవారం వన్ టౌన్ పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్, వన్ టౌన్ ఎస్హెచ్ఓ దేవయ్య బాధితులను స్టేషన్కు పిలిచి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నా, దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలు ఆయా పోలీస్స్టేషన్లో నమోదు అవుతాయని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు, ఐఎంఈఐ నెంబర్లు భద్రపరచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నందున మొబైల్ ఫోన్ల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నామని ఫిర్యాదు చేసిన వెంటనే ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించిన ఏసీపీ, ఎస్హెచ్ఓలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
పెంచిన బస్ చార్జీలను, బస్ పాసులను తగ్గించకపోతే బస్ భవన్ను ముట్టడిస్తామని ఎంసీపీఐయూ పార్టీ, ఏఐఎఫ్డీఎస్ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసు లేటి వెంకటేష్ హెచ్చరించారు. బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బెల్లంపల్లి ఆర్టీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గురవయ్యకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకొని, మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలు, విద్యార్థులపై, చార్జీల భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు, మనోవేదనకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర జీతాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తూ వస్తూ కుటుంబం పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ చార్జీల భారాన్ని మోపడం దారుణమని ఆరోపించారు. బస్సులలో రద్దీని తగ్గించే విధంగాబస్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలి కానీ బస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడం అనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనమని విమర్శించారు. విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్పాస్ చార్జీలను పెంచడంతో విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, సబ్బని రాజశేఖర్, తొగరి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.




# తాగు నీటి సమస్య పరిష్కారం

**జైనూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలం జంగాం గ్రామంలో సదక్గూడ కాలనీలో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరిష్కరించారు. కార్యక్రమంలో జంగాం మాజీ సర్పంచ్ శంరావ్ మాజీ కోప్షన్ సభ్యుడు సాయిద్ సజ్జద్ అలీ కేదాదేరావు దస్తగిర్ హన్మంతరావు అల్తాఫ్ పాల్గొన్నారు.






# భూభారతి సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి భూ సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అవసరమైతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. పునరావాస గ్రామమైన సాంగ్వికి రెవెన్యూ మ్యాప్ అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూభారతి సదస్సులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, యూనిఫామ్, పాఠ్య పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆ తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్



సందర్శించారు. చిన్నారులు పూలమొక్కలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, బొమ్మలు, సరైన విద్యా వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బోర్డుపై చిన్నారులతో ఆంగ్ల అక్షరాలు చదివించారు. పిల్లల నైపుణ్యాలను ప్రశంసించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. కలెక్టర్ స్వయంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ అంగన్వాడీల్లో పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి కోసం నాణ్యమైన ఆహారం అందుతున్నదని, తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈఓ పి. రామారావు, తహసిల్దార్ ఎజాజ్, ఎంపీడీఓ అరుణ, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయండి





## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు అప్పగించిన బియ్యం తదితర వివరాలను అధికారులు కలెక్టర్ తెలుసుకున్నారు. సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి రోజూ డిప్యూటీ తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా డెలివరీ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. సిఎంఆర్ డెలివరీలో ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. కేటాయించిన అంచనాలను వేగంగా డెలివరీ పూర్తి చేసిన మిల్లర్లకు ముందుగా అధికంగా ధాన్యం కేటాయిస్తామని తెలిపారు. ఆలస్యం చేస్తున్న మిల్లర్ల ఆస్తులను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.




# త్రినేత్రాలయంలో చోరీ

**బెజ్జూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ త్రినేత్రాలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల త్రినేత్రాలయంలో గర్భగుడిలోని శివలింగం పైన ఉన్న వెండి నాగ పడగలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. మంగళవారం రాత్రి భారీ వర్షం కురవడం, మరోవైపు కరెంటు లేకపోవడంతో అదును చూసుకున్న దొంగలు త్రినేత్రాలయంలోని గర్భగుడి తాళాలు పగలగొట్టి నాగ పడగను ఎత్తుకెళ్లారు. వెండి నాగపడగ బరువు సుమారు కిలో ఉంటుందని ఆలయ పూజారి తెలిపారు. బుధవారం సంఘటనా స్థలాన్ని కాగజ్‌నగర్ పట్టణ పోలీసులు సందర్శించి విచారణ చేపట్టారు.

# లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం

**ముథోల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

భైంసా జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 14న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి దేవేంద్రబాబు తెలిపారు. కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారం కోర్టు సిబ్బంది చంద్రకాంత్ పట్టణంలోని బ్యాంకులు, ఆర్డీవో, తాసిల్దార్, మున్సిపల్, ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు, ప్రభుత్వ ప్రజాసంచార స్థలాల వద్ద లోక్ అదాలత్ పోస్టర్లను అతికించి అవగాహన కల్పించారు.



# సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి



**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సుధాకర్ నాయక్ వైద్య సిబ్బందిని కోరారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీ, సుభాష్ నగర్ బస్తీలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్బీఎస్కే, ఎంపీహెచ్‌వి, ఆశ, ఐసీటీసీ, ఎమ్ఎస్ఐసీటీసీ కౌన్సెలర్, ఎన్జీవో పీఎం, బృందం సభ్యులు ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు మరింతగా పెంచి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వంద రోజుల పాటు శిబిరాలు కొనసాగుతాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి ఇవాంజెలిన్, ఆర్బీఎస్కే టీమ్ వైద్యుడు జుబేర్, రుక్మిణి, దిశ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నీలిమా, డెమో వెంకటేశ్వర్లు, మొబైల్ ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ అలేఖ్య, కౌన్సెలర్ శ్రీలత, ఐసీటీసీ కౌన్సెలర్ జగన్మోహన్, ప్రగతి చందన, ప్రాజెక్ట్ వర్క్ మేనేజర్ వెంకటేష్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట

**దండేపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 17 వరకు గ్రామాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని. సిడిపిఓ రేష్మా, గూడెంసెక్టర్ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్ స్వరూప, సంధ్య ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గైర్హాజరుతో ఉద్యోగాలు కోల్పోవద్దు

**మందమర్రి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికులు గైర్హాజరు పేరిట ఉద్యోగాలు కోల్పో కుండా విధులకు సక్రమంగా హాజరు కావాలని కేకే-5 గనీ మేనేజర్ శంభు నాథ్ పాండే కోరారు. బుధవారం కేకే-5 గనిపై గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ సంస్థలో లేని విధం గా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని సూచించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజర్ కు సంబంధించి సర్క్యులర్ వచ్చిందని, దీని ప్రకారం భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందన్నారు. గైర్హాజర్ కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని, తరచూ విధులకు గైర్హాజర్ అయితే మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉండి డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని కోరారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్వేస్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వెంటిలేషన్ అధికారి శంకర్, సంక్షేమ అధికారిని ఆకుల రవళి, ఆఫీస్ సూపరెంట్ బుచ్చయ్యలు పాల్గొన్నారు.





## రేపటి నుండి నుండి బస్ పాసులు జారీ

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రేపటి నుండి విద్యార్థులకు బస్ పాసులు జారీ చేయనున్నట్లు డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు. 12 సంవత్సరం లోపు బాలురకు 20 కి.మీ.ల వరకు ఉచిత పాసులు ఇవ్వబడును. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వారు ఉచితంగా నిర్మల్ బస్టాండ్ బస్ పాస్ కౌంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల వారు ఆర్టీసీకి అడ్మినిస్ట్రేషన్ ఛార్జీ డి.డి. బ్యాంక్ లో తీయవలసి ఉంటుందని, డి.డి. మా కౌంటర్‌లో ఇచ్చి మీ కళాశాల రిజిస్ట్రేషన్ చేసుకుని పాసులు పొందవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థులు www.tgsrtcpass.com ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తులు పొరించి, ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్ సంతకము స్టాంప్ వేసుకొని వచ్చి ఆర్టీసీ కౌంటర్ వద్ద బస్ పాస్ పొందాలని సూచించారు. ప్రైవేట్ విద్యాసంస్థల వారు ఈ క్రింది విధంగా అడ్మినిస్ట్రేట్ ఛార్జీలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు అకౌంట్ ఆఫీసర్, టిజీఎస్ఆర్టీసీ, ఆదిలాబాద్ పేరుపైన డిడి. తీయవలసి ఉంటుందని తెలిపారు. ఈ సదుపాయాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకో వాలని డిపో మేనేజర్ తెలిపారు.

## ఘనంగా విజిత్ రావు జన్మదిన వేడుకలు



**దండేపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు జన్మదిన వేడుకలను బుధవారం దండేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, నాయకులు రేని శ్రీనివాస్ గోళ్ళ రాజమల్లు బచ్చలఅంజన్న కొల్లూరి రవి పత్తిపాక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## అమ్మ మాట-అంగన్వాడీ బాట

**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీ 33వ వార్డు అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు అంగన్వాడీలో చేర్పించాలని ప్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన చేశారు. ప్లకార్డులతో బస్తీ వీధులలో పిల్లలు ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వరూప, సూపర్వైజర్ ప్రసన్న, అంగన్వాడి టీచర్లు పద్మావతి, రాజేశ్వరి, ఆయాలు భాగ్య, సునీత, మునెమ్మ, పాల్గొన్నారు.



## నూతన సబ్ మెర్సిబుల్ పంపు ప్రారంభం



**మందమర్రి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన 350 హెచ్పీ సబ్ మెర్సిబుల్ పంపును సింగరేణి ఏరియా జీఎం జి.దేవేందర్ ప్రారంభించారు. బుధవారం చతలాపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపును ప్రారంభించి మాట్లాడారు. కేకే-5 గని నుండి వచ్చే నీటి సరఫరా కొంతకాలంలో నిలుపుదల చేయబడుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని కేకే-1 గని నీటిని బోర్ వెల్ ద్వారా పైకి తీసుకువచ్చి శుభ్రం చేసి అనంతరం కార్మిక కాలనీలకు నీటి సరఫరా మెరుగు పరిచేందుకు నూతన పంపు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఏజిఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, సివిల్ ఎస్ఈ జయ ప్రకాష్, కేకే ఓసి ఇంజనీర్ నాగ సంతోష్, సివిల్ సూపర్వైజర్ రాకేష్, అధికారులు, ఫోర్ మెన్లు పాల్గొన్నారు.

## అమ్మమాట.. అంగన్‌వాడీ బాట



**ఆదిలాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
అమ్మమాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సంజయ్‌నగర్ 1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ఎగ్ బిర్యానీని విద్యార్థులకు వడ్డించారు. ఈ సదర్భంగా చిన్నారులతో కలిసి సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం అంగన్‌వాడీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ వనజ, సూపర్ వైజర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ యశోద, అంగన్వాడీ టీచర్, పిల్లలు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రమంత్రి మండలిలో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం సోమాజిగూడ, హైదరాబాదు లోని మంత్రి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, నాయకులు పెంచాల రాజలింగు, మాసు సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ గోదారి రాజేష్, నేండుగురి పున్నం, దుర్గం కుమార్‌లు పాల్గొన్నారు.





ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు

## అన్ని సౌకర్యాలు కల్పించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానం, తరగతి గదులు, వంటగది, నిల్వ గది (స్టోర్‌రూమ్), కుళాయిలు తదితర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, నిర్వహణ అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రేపటి (12.06.2025) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు పాఠశాలల పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, కేజీబీవీల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, అధికారులు లింబాద్రి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూదాత పేరు చిరకాలం నిలుస్తుంది

**సొనా గ్రామానికి చెందిన భూ దాత కేమిశెట్టి బాపురావ్‌కు ఘన నివాళి**

**కుభీర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సొనా గ్రామానికి చెందిన భూ దాత కేమిశెట్టి బాపురావ్ మూడో వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రామకృష్ణ సేవా భారతి, వివేకానంద ఆవాసం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బైంసాలో నిర్వహించబడుతున్న వివేకానంద ఆవా సానికి మూడు ఎకరాల 25 గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన దాతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ భూదాత పేరు చిరకాలంగా నిలుస్తుంద న్నారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి మందు లను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నగేష్, డాక్టర్ నరేష్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ రామకృష్ణ, గౌడ్, డాక్టర్ గణేష్, సేవా భారతి ప్రాంత సేవా ప్రముఖ శివశంకర్, దిగంబర్, నిర్మల్ జిల్లా సహ సంఘచాలక్ కృష్ణ దాస్, ఆ వాసం అధ్యక్షులు శైలేష్ తదితరులు ఉన్నారు

# 18 కేజీల నకిలీ పత్తి విత్తనాల స్వాధీనం



**తాండూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకుని, ఒకరిని అరెస్టు చేశారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం.. మహారాష్ట్ర గోండు పిప్పిరి నుండి నకిలీ పత్తి విత్తనాలను తీసుకోవస్తుండగా బోయపల్లె గ్రామ సమీపంలో మాసాడి రవీందర్ పట్టుబడ్డారు. అతని దగ్గర 18 కేజీల నకిలీ పత్తి విత్తనాలు లభించాయి. పట్టుబడిన పత్తి విత్తనాల విలువ రూ.54 వేల వరకు ఉంటుందని, నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ విత్తనాలను తన వ్యవసాయ భూమిలో వేసేందుకు తీసుకురావడం జరిగిందని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని, అలాగే వీటిని రైతులు కూడా కొనుగోలు చేసుకోవద్దని ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ పర్యవేక్షణలో పంచనామా నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు.




## ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ

**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రేను బుధవారం నూతన ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. అధికారుల సమన్వయంతో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లో వైద్యారోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, గర్భిణుల సంక్షేమంపై ముందస్తు ప్రణాళిక సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. రోగాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ‘20 మందికి వాక్సినేషన్ పూర్తి’



**నేరడిగొండ, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ వాక్సినేషన్ సెంటర్ ను బుధవారం జిల్లా అదనపు వైద్యాధికారి డా. కుడిమేత మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 20 మంది చిన్నారులకు ‘పెంట’ వాక్సిన్ ఇచ్చామని హెచ్ఈఓ పవార్ రవీందర్ వివరించారు. బాలింతలపై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్యం అందించాలని మనోహర్ పేర్కొన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు అండగా షీ టీం

**ఆదిలాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
షీ టీం బృందాలు అత్యవసర సమయంలో మహిళలు, విద్యార్థినిలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం తెలిపారు. కళాశాలలు, పాఠశాలలు మొదలవుతున్న నేపథ్యంలో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వ హించి జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యే కంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి సూచించారు.

## భూ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం

**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. వాంకిడి మండలం అర్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు. భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.





## మంత్రిని వివేక్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు బుధవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. డీసీసీ అధ్యక్షుడి వెంట నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమభీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ నిమ్మ సాయన్న, కాల్వ ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసరి శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీను, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో గాలివాన బీభత్సం

**మంచిర్యాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
మంగళవారం రాత్రి వీచిన గాలిభీభత్సవానికి చెట్లు విరిగిపోయి కరెంటు వైర్లు నేలకూలాయి. అలాగే కోమటి చేను, కొండాపూర్, రేవులగూడెం, ముత్యంపల్లి, కుర్రెగడ్‌లో ఇంటి పైకప్పు లేచి తడిసిన గోడలతో ఇళ్లు కూలాయి. ఇంట్లో వచ్చిన శబ్దానికి అప్రమత్తమైన కుటుంబసభ్యు లు బయటకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. కోమటి చేనులో కూలిన కూలిన ఇంటిని తహసీ ల్దార్ బోజన్న బుధవారం పరిశీలించారు. విరిగి న చెట్లకొమ్మల వల్ల కరెంటు వైర్లు తెగిపోవ డం తో పదిగ్రామాలకు కరెంటు సరఫరా నిలిచిపో యింది. రాత్రంతా ప్రజలు అవస్థలు పడ్డారు. నస్పూర్ పట్టణం సీసీసీ కార్నర్ సమీపంలో వేప చెట్టు మంగళవారం రాత్రి గాలివానకు కొమ్మలు విరిగి రోడ్డు మీద పడడం తో త్రుటిలో ప్రమాదం తప్పింది. వర్షంతో కూ డిన గాలి ఒక్కసారిగా రావడంతో వేపచెట్టు కొమ్మలు విరిగి జాతీయ రహదారిపై పడిపో యాయి, కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. పోలీసులు, స్థానిక కాంగ్రెస్ నాయకుడు ధర్ని మధుకర్‌తో పాటు పలువురు చేరుకుని ఎక్స్‌కావేటర్ సహాయంతో చెట్టుకొమ్మ లను తొలగించారు. బుధవారం సాయంత్రం ఇదే చెట్టు మిగిలిన కొమ్మలు కూడా విరిగి పక్క నే ఉన్న విద్యుత్ స్తంభంపై పడడంతో స్తంభం విరిగిపోయింది. దీంతో పరిసర ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెట్టు కొమ్మ లు పడడంతో చెట్టు కింద ఉన్న దాదాపు 10 మోటర్ సైకిళ్లు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. చెట్టు కింద ఏవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తాండూర్ మండలంలో మంగళవారం రాత్రి కురిసిన ఈదురు గాలుతో కూడిన వర్షంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలుల తీవ్రతకు తాండూర్ వెళ్లే దారిపై పెద్ద చెట్టు విరిగిపడడంతో రవాణాకు కొద్దిసేపు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ పోలీసు సిబ్బంది స్థానికుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించారు. తాండూర్‌లో ఎనిమిది, అన్నారం , వేణునగర్‌లో ఒక్కో విద్యుత్ స్తంభం నేలకొర గడంతో పాటు ఒక ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగింది. దాదాపు అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు. సుమారు ఐదు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని విద్యుత్ అధికారులు తెలిపారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం



**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
బాల కార్మిక వ్యవస్థను సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉన్నదని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు భాస్క ర్ పేర్కొన్నారు. ఈనెల 12న నిర్వహించాల్సి న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అనుబంధ శాఖలు, సూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో బుధవారం సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అనుబంధ శాఖలతో కలుపుకొని స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహించాలని నిరంతరం పర్యవేక్షించాలని డిసిపిఓ మహేష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ సిబ్బంది, చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, స్వచ్ఛంద సంస్థ డిస్టిక్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్, డిహెచ్ఈ డబ్ల్యుమిషన్ కోఆర్డినేటర్ శారద పాల్గొన్నారు.



### పంజాబ్ నేషనల్ బ్యాంకుతో
# ప్రమాద బీమా ఒప్పందం

**సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్**

**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నప్పటికీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి

**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి సీతారాం, డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో జిల్లాలోని ఏఎన్ఎం లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంతో పాటు వసతి గృహాల్లో పరిశుభ్రత విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. సేజనల్ వ్యాధులు, ఇతర వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్కేత స్కోపులను ఏఎన్ఎంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్దవ్, జిసిడిఓ శకుంతల



ఏటీడీవోలు, ఖమర్ హుస్సేన్, చిరంజీవి, శ్రీనివా స్ ,హెచ్ ఎం మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జాతీయ న్యాయ సేవ సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 14నిర్మల్‌లో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయమూర్తి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక తెలిపారు. బుధవారం కోర్టు ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించి లోక్ అదాలత్ ప్రాధాన్యతను వివరించారు. చిన్నచిన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు రాజీమార్గం ద్వారా కృషి చేయడం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు**

**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర మ్మ ఇల్లు వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నా రు. బుధవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 5,11,18 వార్డులలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.అర్హులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ నాయకులు గోవింద్, రాపర్తి కార్తీక్ , సాయి, జావేద్, రఫు, గంగారాం పాల్గొన్నారు.



# పరిశుభ్రంగా ఆదర్శ పాఠశాల

**నేడు పాఠశాల పునఃప్రారంభం - ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ - వసతి గృహాన్ని శుభ్రం చేయని సిబ్బంది**



**కుంటాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల అనుబంధ వసతి గృహాన్ని బుధవారం తహసీల్దార్ కమల్‌సింగ్ పరిశీలించారు. పాఠశాలలు, హాస్టల్స్‌ను పునః ప్రారంభానికి ముందు శుభ్రపరిచి, విద్యార్థుల స్వాగతానికి ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించినప్పటికీ శుభ్రపరచకపోవడాన్ని తహసీల్దార్ గమనించారు. హాస్టల్‌లోని టాయిలెట్‌లు అపరిశుభ్రంగా, దుర్గంద భరితంగా ఉండడం, తాగునీటి ట్యాంకు శుభ్రం చేయకపోవడం, తరగతి గదులు శుభ్రం చేయకపోవడం, పాఠశాల ఆవరణలోని చెట్ల పొదలను క్లియర్ చేయకపోవడం వంటి అంశాలు కనుగొన్నట్టు తెలిపారు. తనిఖీ సమయంలో హాస్టల్ ఇన్‌చార్జి, వార్డెన్ లేకపోవడంతో తహసీల్దార్ అసహనం వ్యక్తం చేశారు. నివేదికను పైఅధికారులకు పంపనున్నట్టు పేర్కొన్నారు.



### ముథోల్ నియోజకవర్గానికి
## మూడు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు

**ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**

**ముథోల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**



రైతాంగానికి, ప్రజానీకానికి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని కోలూర్, మహాగాం,పల్సిలో విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణా నికి 7 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఒక ప్రకట నలో తెలియజేశారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వానికి పలుమార్లు సమస్యను విన్నవించడంతో నిధులు మంజూరు కావడం జరిగిం దన్నారు.రైతుల ఎన్నో ఏళ్ల సమస్య విద్యుత్ సబ్టేషన్ల ఏ ర్పాటు మూలంగా తొలగిపోతుందన్నారు. కోలూరులో సబ్టేషన్ ఏర్పాటుకు రెండు కోట్ల నలభై లక్షల రూపాయల నిధులు, మహాగంలో సబ్టేషన్ ఏర్పాటుకు రెండు కోట్ల నలభై లక్షల రూపాయల నిధులు, పల్సి లో సబ్టేషన్ ఏ ర్పాటుకు రెండు కోట్ల 38 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని చెప్పారు.

## పిల్లల సంక్షేమం కోసం
# ‘అమ్మ మాట - అంగన్వాడీ బాట’
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం “అమ్మ మాట - అంగన్వాడీ బాట” కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం బూరుగుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఖఖాన్, మండల ప్రత్యేక అధికారి కల్పన, తహశిల్దార్ సదానందంతో కలిసి ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల సంక్షేమం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తమ సమీపంలో అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల వయస్సులకు అనుగుణంగా అవసరమైన టీకాలు అందించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు వ్యాయామం అలవాటు చేయాలని, గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు బాల్యం నుండి ఆంగ్లము, తెలుగు, హిందీ బాషలు తెలుసుకునేలా అంగన్వాడీ టీచర్లు ఆటలు, పాటలు, కథలను బోధించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, వసతిగృహాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పున:ప్రారంభం అవుతున్న దృష్ట్యా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాఠశాలలను సిద్ధం చేయాలని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, శుద్ధమైన తాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్ధులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేలా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, మండల విద్యాధికారి గోపాల్రావు, సి.డి.పి.ఓ. మనోరమ, ఎ.సి.డి.పి.ఓ. శ్రావణి, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మోదీ పాలన దేశం హర్షిస్తుంది : బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్

**నిర్మల్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మోదీ గారి 11ఏళ్ల పాలనపై ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంల బుధవారం నిర్వహించారు జిల్లా పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది ఆయన మాట్లాడుతూ మాట్లాడారు. భారత దేశ విధానాలు ప్రపంచానికే దిక్సూచిగా మారుతున్నాయన్నారు. నరేంద్ర మోదీ పాలనలో ఒక దళితుణ్ణి , ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన సంగతినీ గుర్తు చేశారు. 370 ఆర్టికల్ రద్దు, భారత రాజ్యాంగంలో కాశ్మీర్‌ను భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఒక రక్తపు చుక్క నెలరాలకుండా భారత దేశంలో అతి పెద్ద సమస్యగా ఉన్న రామమందిర్ నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం, యోగాను ప్రపంచ యోగాదినోత్సవంగా చేయడంలో మోదీ సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. పుల్వామా దాడి సర్జికల్ స్ట్రైక్, పెహల్గోన్ దాడి తర్వాత ఉగ్రవాదుల ఏరివేతల కీలక పాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావుల రామ్నాథ్ అంజు కుమార్ రెడ్డి, రాజు, రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షు లు రాచకొండ సాగర్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, నిర్మల్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, భైంసా రూరల్ అధ్యక్షురాలు సీరం సుష్మా రెడ్డి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి,వెంకట రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రావణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యల పరిష్కారానికి
# రెవెన్యూ సదస్సులు
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండలం అర్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సందర్శించి అర్జీదారుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని వివరించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, మండల సర్వే యర్ పుల్గం రామకృష్ణ, గిర్దావార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ‘కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి’

**జైనూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణను జైనూర్ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి విన్నవించారు. అనంతరం టీపీసీసీలో సుగుణకు చోటు దక్కడంతో హర్షంగా ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతిఒక్క కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలని కోరారు.



## సారవంతమైన భూముల్లో జీలుగ విత్తనాల సాగు ఎంతో మేలు

**మందమర్రి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**

సారవంతమైన భూముల్లో నల్లటి మట్టిని వేసి జీలుగ విత్తనాలు సాగు చేస్తే పంటల దిగుబడులు సాధించవచ్చని చెన్నారు సహాయ వ్యవసాయ సంచాలకులు బాణోత్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని సండ్రోన్‌పల్లి గ్రామం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతులు మట్టిని వేసే బదులు నేల స్వభావాన్ని బట్టి పచ్చిరొట్టె ఎరువుల సాయంతో సారవంతంగా మార్చుకోవచ్చని సూచించారు. దీని కోసం రైతులు అందుబాటులో ఉన్న జీలుగ విత్తనాలను సాగు చేస్తే మంచి ఫలితాలు పొందవచ్చని పేర్కొన్నారు. మందమర్రి మండలానికి 473 జీలుగా బస్తాలు రాగా, ఇప్పటివరకు 150 బస్తాల పంపిణీ చేశామని వివరించారు. ఒక్కో బస్తా 30 కిలోల పరిమాణం కలిగి రెండు



నుంచి రెండున్నర ఎకరాలలో పచ్చిరొట్టగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. మండలంలోని ప్రతి వరి సాగు చేస్తున్న రైతు తప్పనిసరిగా జీలుగను పచ్చిరొట్టగా వినియోగించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



# బడికి.. వేళాయె

- నేటి నుంచి పాఠశాలల పునః ప్రారంభం
- ప్రభుత్వ నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం
- శిథిల భవనాల్లో పాఠశాలలు
- ఉమ్మడి జిల్లాలో అధ్వానంగా పలు స్కూళ్లు
- అనేక చోట్ల అసౌకర్యాలు
- పశువుల కొట్టాల్లా గదులు.. వంటశాలలు
- జాడ లేని విద్యా హక్కు చట్టం
- పిల్లలకు సమస్యల స్వాగతం..



**ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
ఇక బడిగంటకు వేళయింది. పాఠశాలలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతి సంవత్సంలాగే ఈ సంవత్సరం పలు పాఠశాలలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు తమ ప్రయత్నం తాము చేస్తున్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యాలూ వివిధ రీతిలో పాఠశాలల్లో చేరేలా ప్రయత్నాలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు ఇప్పటికే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫాంలు బడులకు చేరుకున్నాయి. కాగా వేసవి సెలవుల్లో ఆటపాటల్లో గడిపిన చిన్నారులు గురువారం నుంచి బడిబాట పట్టనున్నారు. దీంతో బడులు సందడిగా మారాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 4021 ప్రభుత్వ పాఠశాలలుండగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 673 ప్రభుత్వ, 162 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇందులో కేజీబీవీలు 18, మోడల్ స్కూల్స్ 6, యూఆర్ఎస్ 1, ప్రభుత్వ అనుబంధ పాఠశా లలు 2,సోషల్ వెల్ఫేర్ 3, ట్రైబల్ వెల్ఫేర్ 13, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 540, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులాలు 7, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ 9 ఉన్నాయి. ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టడంతో.. జిల్లాలోని ఉపాధ్యాయులు గ్రామాలలో తిరుగుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై అవగాహన కల్పిస్తు న్నారు. నాణ్యమైన విద్యతోపాటు ఆటలు, వివిధ రకాల లాభాల గురించి.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి అంటూ ప్రచారం చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

**అమలుగాని విద్యాహక్కు చట్టం...**
ఎలిమెంటరీ స్థాయిలో పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య అమలు చేసేందుకు గాను 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యాహక్కు చట్టం-2009ని రూపొందించింది. ఇందులో భాగంగా ప్రైవేటు విద్యా సంస్థలు తమ విద్యార్థులకు తప్పనిసరిగా విద్యాహక్కు చట్టం అమలు చేయాల్సి ఉంది. అయితే తెలంగాణలో ఈ చట్టం అమలుకు నోచుకోకపోవడంతోపాటు ఆదిలోనే చట్టం నిర్వీర్యం అయింది. ప్రభుత్వాల వైఖరి కారణంగా ప్రత్యేక అర్హతలుగల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుంచే చట్టాన్ని విస్మరించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఏ పాఠశాలలోనూ అది అమలు కావడం లేదు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ఎయిడెడ్, అన్ఎయిడెడ్, ప్రత్యేక పాఠశాలలు 25 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉంది. చట్టం ప్రకారం అనాథలు, అంగవైకల్యంగల పిల్లలు, హెచ్ఐవీ సోకిన పిల్లలకు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యలో 25 శాతం ఉచిత విద్యను అందించాల్సి ఉండగా, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)కు 10శాతం, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)లకు నాలుగు శాతం, బలహీనవర్గాలు (బీసీ)కు ఐదు శాతం, మైనారిటీలకు ఆరు శాతం ఉచితంగా విద్యను బోధించాల్సి ఉంది. పేదలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం రిజర్వేషన్ల కల్పనపై హామీఇవ్వాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం అమలుకోసం జారీ చేసిన మెమోను నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తామని అండర్ టేకింగ్ కోరింది. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడం లేదంటూ 2020లో హైకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఇదే విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు కూడా రెండుసార్లు విచారణ చేపట్టింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబరు 19న మెమో జారీ చేసినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. హైకోర్టు ఆదేశాలతో ఈ విద్యా సంవత్సరం నుంచైనా రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకుంటుందా? లేదా అనే సందేహాలు వ్యక్తమమతున్నాయి.

**బడులు.. సమస్యల నిలయాలు..**
జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఇంకా మరమ్మతులు కొనసాగుతూనే ఉన్నాయి.దీంతో కొన్ని చోట్ల పనులు నత్తనడకన సాగు తున్నాయి.అదేవిధంగా వివిధ పాఠశాలల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులు లేని పాఠశాలల్లో తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. కొన్ని చోట్ల పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ఈఏడాది కూడా విద్యార్థులకు సమస్యలు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు. పలు పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి, విద్యుత్ సౌకర్యం వంటివి ఇప్పటికీ లేవు.కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పోవడంతో పనులు ముందుకు సాగటం లేదనేది స్పష్టమవుతుంది.

## మత్స్య సొసైటీల అకౌంట్లలో
# నగదు జమ చేయాలి

- ఎన్సీడీసీ, ఎన్ఎఫ్డీబీపీ స్కీములు కొనసాగించాలి
- మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీలతో రుణాలు ఇవ్వాలి
- టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ

**మంచిర్యాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటీల అకౌంట్లలో నగదు జమ చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ అన్నారు. బుధవారం మంచిర్యాల చార్వక హాస్పిటల్లో మత్స్యకారుల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ, ఎన్ఎఫ్డీబీపీ స్కీములు పునరుద్ధరించాల ని, తద్వారా మత్స్యకారులకు టువీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలు 90% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, మత్స్యకారులు సహజంగా మరణిస్తే ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో లాంటి స్కీంలు అమలు జరగడం లేదన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు చిన్న చిన్న కారణాలు చెప్పి వచ్చే ఇన్సూరె న్స్, ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదని, ఇలాంటి చర్యల వల్ల పేద మత్స్యకారుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం లో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ. 10 కోట్లతో అధునాతన చేపల మార్కెట్ నిర్మించాలని డిమాండ్ చేశా రు. జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుంచి దూ రంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారన్నారు. వేలాది మంది మత్యకారులను గంగమ్మకు, చేపల వేటకు దూరం చేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారని విమర్శించారు. మత్స్యకారుల సమస్యలను పరి ష్కరించాలని లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడెంకి చందు, మత్స్యకార నాయకులు గుమ్ముల శ్రీనివాస్, పెద్దప ల్లి మధునయ్య, బోడెంకి మహేష్, పందిరి రమాదేవి, నేన్నెల మల్లేశ్వరి, పానేం రాజన్న, గగ్గూరి రాజన్న, జింక బాపు, నాగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్ల బండి ఎక్కి.. అరక పట్టి భూమి దున్ని

### పొలంబాట పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రోడ్లు సరిగ్గా లేని కారణంగా వర్షాకాలం తమతమ చేనులోకి పోవాలంటే పూర్తిగా బురదలో నెత్తిపై ఎరువు బస్తా పెట్టుకొని పోతేగాని చేను లోకి వెళ్లి వ్యవసాయం చేసే పరిస్థితి లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడ గ్రామంలో బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎడ్ల బండి తొలుతూ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న ఎమ్మెల్యే చేనులో అరక దున్నుతు పొలం బాట పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత శాసన సభ సమావేశాల్లో రైతులు పడుతున్న కష్టాన్ని, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను నేరుగా



తన చేను నుంచి మార్కెట్కు తరలించే పరిస్థితి రావాలన్నారు. ఆ చేను వరకు రోడ్డు సౌకర్యం ఉంటేనే సాధ్యం కాదన్నారు. మార్కెట్లోని నాలుగు బస్తాలు వేసుకొని ఆ బస్తాలు నేరుగా రైతు పొలం దగ్గరికి వెళ్ళేటట్టు రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. వర్షాకాలంలో ఒక్కొక్కసారి బురదలో ఎడ్ల బండి దిగిపోవడంతో నడిచి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఆ రకమైన బాధ నుంచి విముక్తి కలగాలని పొలం బాటని కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతుల తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోదీని, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకి, కలెక్టర్ రాజర్షిషాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఉపయోగపడే విధంగా ప్రస్తావించినందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినందుకు ఎమ్మెల్యేగా సంతోషపడుతున్నానన్నారు. పొలం బాటకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారన్నారు. గ్రామాలకు రోడ్లు ఎంత అవసరమో, అంతే పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కూలర్లో మంటలు.. ఇద్దరికి గాయాలు

**ఉట్నూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని లింగోజి తాండ ఎక్స్ రోడ్ గ్రామంలో బుధవారం కూలర్లో మంటలు చెలరేగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాథోడ్ అరుణ ఇంట్లో కూలర్ నడుస్తుండగా ఒక్కసారిగా కూలర్లో మంటలు చెలరేగాయి. దీంతో గదిలో మంటలు వ్యాపించి అరుణ అనే మహిళకు గాయాలయ్యాయి. ఆమెను కాపాడే ప్రయత్నంలో ఆమె సోదరుడు పృథ్వీరాజ్ గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

## పాఠశాలల్లో దోమల మందు పిచికారి



**ఖానాపూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం మున్సిపల్ సిబ్బంది దోమల మందు పిచికారి చేశారు. పాఠశాలలో పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో పారిశుధ్యం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని పాఠశాలల్లో పారిశుధ్యం, దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సురేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఫిరోజ్, సూపర్వైజర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంఘం విద్యార్థి నాయకునికి సన్మానం

**రామకృష్ణాపూర్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పూరెళ్ల నితీష్ కుమార్ జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ డా.మోతె రాజలింగు మాట్లాడుతూ... పూరెళ్ల నితీష్ కుమార్ గతంలో పిడిఎస్యూలో జిల్లా కోశాధికారిగా, టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్గా, ఎన్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థుల సమస్యలపై పోరాడాలని సూచించారు.

## పాఠశాలల పునః ప్రారంభానికి సిద్ధం

**ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)**
జూన్ 12వ తేదీ నుంచి విద్యా సంవత్సరం పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలను సిద్ధం చేయాలని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే బుధవారం అన్నారు. వాంకిడి కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేక అధికారికి తగు సూచనలు చేశారు. వేసవి సెలవులు ముగించుకొని విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలోని గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.





# విజువల్ వండర్‌గా 'హరిహర వీరమల్లు'..

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'హరి హర వీరమల్లు . క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నవేళ.. చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. దీని వీఎఫ్ఎక్స్ పనులు కూడా పూర్తయినట్లు వెల్లడించింది.విజువల్ వండర్‌గా ఈ సినిమా రానుందని దీని వీఎఫ్ఎక్స్ వర్క్ చేసిన సంస్థ వెల్లడించింది. పనులు పూర్తయినట్లు తెలుపుతూ ఫొటో షేర్ చేసింది. టీమ్‌లోని వారంతా అంకితభావంతో రెండున్నర ఏళ్లకు పైగా దీనికోసం వర్క్ చేసినట్లు తెలిపింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ ప్రేక్షకుడు సినిమాటిక్ అనుభూతిని పొందుతారని.. దర్శకుడు ఎంతో అద్భుతంగా దీన్నిరూపొందించారని సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకూ ఎప్పుడూ చూడని వీఎఫ్ఎక్స్‌ను చూసి ఆనందించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కూడా పూర్తయింది. ఇప్పుడు వీఎఫ్ఎక్స్ పనులు కూడా పూర్తికావడంతో ఫైనల్ రిలీజ్ డేట్‌పై త్వరలోనే ప్రకటన రావచ్చని అభిమానులు భావిస్తున్నారు.

# రెండు భాగాలుగా కార్తి చిత్రం!



కథానాయకుడు కార్తి వరుసగా సీక్వెల్ సినిమాలతో జోరు చూపించనున్నారు. ఆయన ఇప్పటికే 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2'ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు తన 'ఖైదీ' చిత్రానికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే ఇప్పుడీ జాబితాలోకి కొత్తగా మరో సినిమా కూడా చేరనున్నట్లు తెలుస్తోంది. కార్తి 29వ చిత్రాన్ని తమిళ తెరకెక్కించనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. దీన్నిడ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ ఏడాది చివర్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ఇది వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న కథతో సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబు కానుంది. దీనికి 'మార్షల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. కల్యాణీ ప్రియదర్శన్ కథానాయికగా కనిపించనుండగా.. వడివేలు కీలక పాత్ర పోషించనున్నారు. ఇది కార్తి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాగా నిర్మితం కానుంది.

# 2026 లో అమీర్-లోకేష్ ఫిక్సైపోయారు!



బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ప్రతిభావంతులైన దర్శకుల్నివెతికి పట్టుకోవడంలో గొప్ప మేధావి. తన అనుభవాన్నిరంగరించి ఇండస్ట్రీలో ఎవరు పనివంతులో గమనించి వాళ్లతో పచేస్తుంటారు. అమీర్ సొంత నిర్మాణ సంస్థలో బయట హీరోలతో నిర్మించడం గానీ...తానే రంగంలోకి దిగడంగానీ చేస్తుంటారు. ప్రస్తు తం అమీర్ ఖాన్ ...సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తోన్న `కూలీ`లో నటిస్తున్నసంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా లోకేష్ తో అమీర్ సినిమా చేయబో తున్నారు? అన్నప్రచారం కూడా మొదలైంది. కొత్త దర్శకులతో అమీర్ లాంటి పేరున్న నటుడు రంగంలోకి దిగితే ఇలాంటి ప్రచారం సహ జమే. కానీ ఈ ప్రచారం నిజమవుతుంది. లోకేష్ తో సినిమా చేయడానికి అమీర్ ఖాన్ సిద్దంగా ఉన్నారని కాలక్రమంలో అర్దమైంది. అయినా లోకేష్ బిజీ దర్శకుడు. చేతిలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ లు చాలా ఉన్నాయి.ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం తాను వేర్వేరు కమిట్ మెంట్లతో ఉన్నానని అవన్నీ ఇదే ఏడాది ముగించుకుని వచ్చే ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబర్ కు సిద్దంగా ఉంటా న్నారు. దీంతో ప్రాజెక్ట్ కన్ఫమ్ అయింది. ఈ లోగా లోకేష్ కనగరాజ్ పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ లున్నాయి. కార్తీ తో `ఖైదీ 2 `ముగించాలి. ఆ తర్వాత సూర్యతో `రోలెక్స్` సినిమా చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఈ ప్రాజెక్ట్ కి టైమ్ ఎక్కువ పడుతుందంటే? అమీర్ సినిమా కోసం పనిచేయడం మొదలు పెడతారు.



# రష్మిక ఫ్యాన్స్‌కి టెన్షన్ టెన్షన్...!

రణబీర్ కపూర్ 'యానిమల్', అల్లు అర్జున్ 'పుష్ప 2', విక్కీ కౌశల్ 'ఛావా' సినిమాల్లో నటించడం ద్వారా రష్మిక మందన్న రికార్డ్‌లను సొంతం చేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ మూడు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌లను సొంతం చేసుకోవడంతో రష్మిక మందన్నగురించి జాతీయ మీడియాలోనూ ప్రముఖంగా కథనాలు వచ్చాయి. మూడు సినిమాలతో మూడు వేల కోట్లకు పైగా వసూళ్లను సొంతం చేసుకుందని అభిమానులు తెగ హడావిడి చేశారు. ఆ మూడు సినిమాలతో రష్మిక క్రేజ్ ఆకాశమే హద్దు అన్నట్లుగా పెరిగింది. కానీ సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా ఆమెకు దారుణమైన డిజాస్టర్‌ను కట్టబెట్టింది. ఆ సినిమా ఇప్పటికప్పుడు రష్మిక కెరీర్‌ను పెద్దగా ఎఫెక్ట్ చేయక పోవచ్చు. కానీ ఫ్యూచర్‌లో సమస్యగా ఉండవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.కుబేర సినిమా మాత్రమే కాకుండా రష్మిక నటించిన గర్ల్ ఫ్రెండ్, థమ సినిమాలు సైతం ఇదే ఏడాదిలో విడుదల కాబోతున్నాయి. లేడీ ఓరియంటెడ్ సినిమాగా రూపొందిన గర్ల్ ఫ్రెండ్ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఆ మధ్య విడుదలైన టీజర్‌కి మంచి స్పందన దక్కింది. ఆ సినిమాలు ఈ ఏడాదిలో విడుదల కావు, కనుక ఈ ఏడాదిలో విడుదల కాబోతున్న కుబేర, ది గర్ల్ ఫ్రెండ్, థమ సినిమాలపై ఫ్యాన్స్ చాలా ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ ఏడాదిలో సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఈ ఏడాదిలో రాబోతున్న సినిమాలు హిట్ కావాల్సి ఉంది. మూడు సినిమాల్లో కనీసం రెండు సినిమాలు అయినా హిట్ అయితేనే రష్మిక కెరీర్ సాఫీగా సాగుతుంది. అందుకే అభిమానులు ఈ సినిమాల ఫలితం విషయంలో టెన్షన్ టెన్షన్‌గా ఉన్నారు. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా రష్మిక సైతం తన సినిమాల ఫలితం విషయంలో ఒకింత ఆందోళనలో ఉన్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. త్వరలోనే ఆమె నుంచి మరిన్ని సూపర్ హిట్‌లు రావాలని ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు.

# నా నియోజకవర్గంలో ఎవరి జోక్యం అవసరం లేదు

**మంచిర్యాల నియోజకవర్గానికి మంత్రి నేనే.. రాజు నేనే.. కార్యకర్తలే నా బలం**
**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు**



మంచిర్యాల, జూన్ 11 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల నియోజకవర్గంలో ఎవరి జోక్యం అవసరం లేదని.. నియోజకవర్గానికి నేనే రాజును నేనే మంత్రిని అని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రం లోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సంబురాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉంద న్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి అయితే రెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నా రన్నారు. మంచిర్యాల నియోజకవర్గానికి నేనే రాజును నేనే మంత్రిని అన్నారు. ఇక్కడ ఎవరి జోక్యం అవసరం లేదని అన్నారు. మంచిర్యా లలోని ప్రధాన వీధుల సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభమవు తాయన్నారు. రోడ్లు విస్తారంగా ఉంటేనే భావితరాలకు అభివృద్ధిని అందించిన వారమవుతామ న్నారు. రోడ్లవిస్తరణలో కొందరికి నష్టం జరిగినా తరువాత కాలంలో వ్యాపారాలు ఊపందుకుంటాయ న్నారు. విశ్వనాథాలయం దుకాణాల సముదాయం కూల్చివేతకు అనుమతి లభించిందని కూల్చివేత పనులు గురువారం ప్రారంభిస్తామన్నారు. వేంపల్లిలో ఐటీ పార్కుకు ఆమోదం ముద్ర పడిందని తెలిపారు. ఆటోనగర్ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధితో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, నాయకులు పూదరి తిరుపతి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విత్తన చట్టం రూపకల్పనకు కృషి

**ఆదిలాబాద్ పర్యటనలో విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి**




ఆదిలాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)
నూతన విత్తన చట్టం-2025 రూపకల్పనలో రైతుల సూచనలు తీసుకొని త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామాలదేవితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విత్తన చట్టం-2025 ముసాయిదా తయారి కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, విత్తన కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, రైతుల అభి-ప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు జిల్లాకు వచ్చిన అన్వేష్ రెడ్డికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయ-కులు శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ... కో మార్కెటింగ్ వ్యవస్థను కట్టడి చేసేలా చట్టంలో నిబంధనలు పొందుపరచనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఈ విత్తన చట్టం ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడంతో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. అందరి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకుని విత్తన చట్టం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, ఉద్యానవన శాఖ అధికారి సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కో ఆర్డినేటర్ కొండ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)
ఈ నెల 14న నిర్వహించనున్న జాతీ యలోక్ అదాలత్ ను క్షీరదారులు సద్వినియోగం చేసు కోవాలని ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ బుధవారం కోరారు. యాక్సిడెంట్, దాడి, చీటింగ్, దొంగ తనం, డ్రంకెన్ అండ్ డ్రైవ్, వివాహా సంబంధిత కేసులను నేషనల్ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా తమ కేసులను సూచించారు. అంతకు ముందు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన మొదటి సారి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే. జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ ను వేర్వేరుగా వారి వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీ పూల మొక్కలను అందజేశారు.



## గూడెం సత్యదేవుడి ఆలయంలో
# ఏరువాక పౌర్ణమి జాతర

**భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పూజలు, సామూహిక వ్రతాలు**

దండేపల్లి, జూన్ 11 (ప్రభాత సమాచారం)
ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెం సత్య నారాయణ స్వామి దేవస్థానంలో బుధవారం వైభవంగా జ్యేష్ట ఏరువాక పౌర్ణమి జాతర జరిగింది. ఉదయం నుంచే పలు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు గూడెంనకు తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సమీపంలో పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సత్యదేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి వేదపండితులు ఆలయ అర్చకులు నిత్యపూజలు, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. వందలాది మందికి పైగా భక్తులు స్వామి వారి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించామనిఆలయ నిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వుపై అపోహలు వద్దు
# డీఎఫ్‌వో నీరజ్ కుమార్

ఆసిఫాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)
జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పై అపోహలు వద్దని డీఎఫ్‌వో నీరజ్ కుమార్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు జిల్లాలో టైగర్ జోన్ ఏర్పాటు చేయడం లేదని స్పష్టం చేశారు. 2014 నుంచి మన జిల్లా టైగర్ కారిడార్ గా కొనసాగుతోందని, ప్రస్తుతం దాన్ని టైగర్ కన్జర్వేషన్ రిజర్వు కోసమే జీవోను అమలు చేశారన్నారు. కానీ కొందరు కావాలనే టైగర్ జోన్ పేరుతో జిల్లాలో అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళన లకు గురి చేస్తున్నారన్నారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఏ ఊరు ఖాళీ చేయించమని, హక్కుల పత్రాలు ఉన్నవారు యధావిధిగా భూములు సాగు చేసుకోవచ్చని ఆయన వివరించారు. గిన్నేదరి. జోడేఘాట్ అటవీ ప్రాంతంలో 2012 నుంచి టైగర్ రిజర్వుగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. అక్కడ ఏ విధమైన అటవీ నిబంధనలు అమలవుతున్నాయో అవే అమలవుతాయన్నారు. టైగర్ రిజర్వుపై కొందరికి అపోహలు ఉన్నాయని, దీనివల్ల ఎలాంటి నష్టం కలగదన్నారు. ఎకో టూరిజం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. టైగర్ రిజర్వు పై జిల్లా ప్రజలు ఎలాంటి అనుమానాలు ఉన్న అటవీ శాఖ ను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.



## మైనర్ బాలుడు అపహరణ.. ముగ్గురిపై కేసు

ఆదిలాబాద్, జూన్ 11 (ప్రభాత సమాచారం)
మైనర్ అబ్బాయిని ఆపహరించి నిర్బంధించిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జైనథ్ మండలంలోని మైనర్ బాలికను ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలుడు ఫోన్లో వేధింపులకు గురిచేశాడు. దీంతో బాలుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. మైనర్ బాలికకు సంబంధించిన ముగ్గురు యువకులు మైనర్ బాలుడిని అపహరించి వేధించడంతో బాధిత బాలుడి తల్లిదండ్రులు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.